ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 29.05.2026 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఉపరాష్ట్రపతి సీ.పీ. రాధాకృష్ణన్ ఈరోజు నుంచి మూడు రోజుల పాటు కర్ణాటక, గోవా, కేరళ రాష్ట్రాలలో పర్యటిస్తారు.
2. CBSE 12వ తరగతి పరీక్షల మూల్యాంకనం, ఫలితాల అనంతర ప్రక్రియలపై - కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.
3. మయన్మార్ అధ్యక్షుడు యు మిన్ ఆంగ్ హ్లైంగ్ రేపటి నుండి ఐదు రోజుల పాటు భారత్ లో పర్యటిస్తారు.
4. ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా ఈరోజు న్యూ చండీగఢ్‌లో జరిగే క్వాలిఫైయర్-2 మ్యాచ్ లో గుజరాత్ టైటాన్స్, రాజస్థాన్ రాయల్స్ జట్లు తలపడుతాయి.

-------------------------------

**VP - VISIT**

ఉపరాష్ట్రపతి సీ.పీ. రాధాకృష్ణన్ ఈరోజు నుంచి మూడు రోజుల పాటు కర్ణాటక, గోవా, కేరళ రాష్ట్రాలలో పర్యటిస్తారు.

ఈ రోజు కర్ణాటకలోని బెంగళూరులో 'ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్' 45 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించే ప్రపంచ స్థాయి వేడుకల్లో ఉపరాష్ట్రపతి పాల్గొంటారు. ఆ తర్వాత కర్ణాటకలోని దావణగెరెలో ఉన్న 'యూనివర్సిటీ బి.డి.టి. కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్' ప్లాటినం జూబ్లీ వేడుకలకు హాజరవుతారు.

రేపు పనాజీలో జరిగే 'గోవా రాష్ట్ర అవతరణ దినోత్సవ' వేడుకల్లో పాల్గొంటారు, అలాగే గోవాలోని 'సి.ఎస్.ఐ.ఆర్ - నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీ'ని కూడా సందర్శిస్తారు.

ఆదివారం రోజు ఉపరాష్ట్రపతి కర్ణాటకలోని బెల్తంగడిలో 'సిరి ఇండస్ట్రియల్ పార్క్'ను ప్రారంభిస్తారు. అలాగే 'శ్రీ క్షేత్ర ధర్మస్థల మంజునాథ స్వామి ఆలయాన్ని' సందర్శిస్తారు. అనంతరం ఉప రాష్ట్రపతి కేరళను సందర్శించి, కొట్టాయంలో 'దీపిక మలయాళ దినపత్రిక' 140వ వార్షికోత్సవ వేడుకలను ప్రారంభిస్తారు.

**NSD**

---------------------------------

**PRADHAN- CBSE MEETING**

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నిన్న న్యూఢిల్లీలో CBSE 12వ తరగతి పరీక్షల మూల్యాంకనం ఫలితాల అనంతర ప్రక్రియలకు సంబంధించిన అంశాలపై ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను సకాలంలో, పారదర్శకంగా విద్యార్థులకు అనుకూలమైన రీతిలో పరిష్కరించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. విద్యార్థుల ప్రయోజనాలే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అంశమని పునరుద్ఘాటించారు. ఏవైనా లోపాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని, ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని స్పష్టం చేశారు.

**NSD**

---------------------------------

**JAISHANKAR - CYPRUS**

విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ నిన్న సైప్రస్‌లో జరిగిన EU విదేశాంగ మంత్రుల సదస్సులో పాల్గొన్నారు. పరస్పర ప్రయోజనాలకు సంబంధించిన విధానపరమైన అంశాలపై, ముఖ్యంగా పశ్చిమ ఆసియా, ఆ పరిసర ప్రాంతాలలో జరుగుతున్న పరిణామాలు, భౌగోళిక రాజకీయ ప్రభావంపై ఈ చర్చలు ప్రధానంగా సాగాయని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ సమావేశం సందర్భంగా డాక్టర్ జైశంకర్.. సౌదీ అరేబియా విదేశాంగ మంత్రి ప్రిన్స్ ఫైసల్ బిన్ ఫర్హాన్ బిన్ అబ్దుల్లా, ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి ఆండ్రీ సిబిహా, స్పెయిన్ విదేశాంగ మంత్రి

జోస్ మాన్యుయెల్ తో ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాలు ఇతర యూరోపియన్ యూనియన్ మంత్రులతో ఆయన జరిపిన సంభాషణలు.. ద్వైపాక్షిక సంబంధాలు, విస్తృత ప్రాంతీయ పరిణామాలపై పరస్పర దృక్పథాలను పంచుకోవడానికి మంచి అవకాశాన్ని కల్పించాయని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

**NSD**

--------------------------------

**SHIVRAJ - PM AWAAS GRAMIN**

ప్రధానమంత్రి ఆవాస్ యోజన-గ్రామీణ్ పథకం కింద పన్నెండు రాష్ట్రాలకు 10 వేల కోట్ల రూపాయలకు పైగా నిధులను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ విడుదల చేశారు. ఈ నిధులను అస్సోం, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, జార్ఖండ్, కర్ణాటక, కేరళ, పంజాబ్, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు కేటాయించారు. దేశంలో ఏ పేదవారూ పూరి గుడిసెలలో నివసించకూడదనే ప్రధాని నరేంద్ర మోదీ సంకల్పానికి అనుగుణంగా ఈ చర్యలు తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇప్పటివరకు 4.95 కోట్ల గృహాల లక్ష్యానికి గాను 3 కోట్ల 91 లక్షల ఇళ్లకు ఆమోదం లభించిందని, అందులో 3 కోట్లకు పైగా ఇళ్ల నిర్మాణం పూర్తయిందని వెల్లడించారు.

**S/B – SHIVRAJ SINGH**

**NSD**

--------------------------------

**PM - TRIBAL SECURITY**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిన్న న్యూఢిల్లీలో 'గిరిజన సురక్షా మంచ్' ప్రతినిధులతో సమావేశమయ్యారు. గిరిజన సమాజం పట్ల వారికున్న అంకితభావం నిజంగా అభినందనీయమని మోదీ కొనియాడారు. గిరిజన తెగల అభివృద్ధి, వారి సాధికారతకు సంబంధించిన వివిధ అంశాలపై ఈ సమావేశంలో అర్థవంతమైన చర్చలు జరిగాయని మోదీ పేర్కొన్నారు.

**NSD**

--------------------------------

**PREZ MYANMAR - INDIA**

మయన్మార్ అధ్యక్షుడు యు మిన్ ఆంగ్ హ్లైంగ్ రేపటి నుండి ఐదు రోజుల పాటు భారత్ లో పర్యటిస్తారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు ఆయన భారత్ ను సందర్శిస్తున్నారు. యు మిన్ ఆంగ్ తో పాటు పలువురు క్యాబినెట్ మంత్రులు, ఉన్నతాధికారులు, వ్యాపార ప్రముఖులతో కూడిన ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం కూడా రానుంది. మిన్ ఆంగ్ అధ్యక్షుడి హోదాలో భారత పర్యటనకు రావడం ఇదే తొలిసారి.

న్యూఢిల్లీ పర్యటనలో భాగంగా, మయన్మార్ అధ్యక్షుడు జూన్ 1వ తేదీన ప్రధానమంత్రి మోదీతో సమావేశం అవుతారు. ఇరు దేశాల మధ్య ఉన్న చారిత్రక, సాంస్కృతిక సంబంధాలను మరింత బలోపేతం చేయడంపై వారు చర్చలు జరుపుతారు. యు మిన్ ఆంగ్ - బోధ్‌గయ, ముంబై నగరాలను కూడా సందర్శిస్తారు.

**NSD**

--------------------------------

**IMD- WEATHER**

ఈ రోజు నుండి వాయవ్య భారత్ లోని పలు ప్రాంతాలలో వడగాల్పుల తీవ్రత తగ్గే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. IMD శాస్త్రవేత్త డాక్టర్ అఖిల్ శ్రీవాస్తవ ఆకాశవాణితో మాట్లాడుతూ.. రాబోయే మూడు రోజుల్లో పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో ప్రస్తుతం ఉన్న వడగాల్పుల తీవ్రత నుండి ప్రజలకు ఉపశమనం లభిస్తుందని తెలిపారు.

**BYTE- DR AKHIL SRIVASTAVA**

**NSD**

--------------------------------

**AMIT SHAH CWG**

అహ్మదాబాద్‌లో నిర్వహించే కామన్వెల్త్ గేమ్స్, ఒలింపిక్స్ క్రీడల సన్నాహాలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా నిన్న సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్ర క్రీడల మంత్రి మన్సుఖ్ మాండవీయ, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, ఉప ముఖ్యమంత్రి హర్ష్ సంఘ్వీతో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

అనంతరం మాట్లాడుతూ అమిత్ షా... దేశంలో ప్రపంచ స్థాయి క్రీడా మౌలిక సదుపాయాలను, అత్యాధునిక శిక్షణ సౌకర్యాలను ప్రభుత్వం విస్తరిస్తోందని పేర్కొన్నారు. అహ్మదాబాద్‌లో ప్రతిపాదించిన అంతర్జాతీయ క్రీడా పోటీలను దృష్టిలో ఉంచుకుని, ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా క్రీడా సౌకర్యాలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే క్రీడా మౌలిక సదుపాయాలు, దానికి సంబంధించిన ప్రాజెక్టుల పురోగతిపై సమీక్షా సమావేశాలు నిర్వహించినట్లు వివరించారు. అహ్మదాబాద్ నగరం 2030 కామన్వెల్త్ గేమ్స్‌కు ఆతిథ్యం ఇవ్వనుండగా, 2036 ఒలింపిక్స్ క్రీడల నిర్వహణ కోసం అధికారికంగా బిడ్‌ను దాఖలు చేసింది.

**NSD**

--------------------------------

**IPL**

ఐపీఎల్ క్రికెట్‌లో ఈరోజు న్యూ చండీగఢ్‌లోని మహారాజా యదవీంద్ర సింగ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరిగే క్వాలిఫైయర్-2 మ్యాచ్ లో గుజరాత్ టైటాన్స్, రాజస్థాన్ రాయల్స్ జట్లు తలపడుతాయి. ఈ మ్యాచ్ రాత్రి ఏడున్నర గంటలకు ప్రారంభమవుతుంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు ఆదివారం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగే ఐపీఎల్ 2026 ఫైనల్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో తలపడుతుంది.

క్వాలిఫైయర్-1లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు చేతిలో గుజరాత్ టైటాన్స్ ఓటమి చవిచూడగా, రాజస్థాన్ రాయల్స్ జట్టు ఎలిమినేటర్-1లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను ఓడించి క్వాలిఫైయర్-2కు చేరుకుంది.

**NSD**

--------------------------------

**PM- WRESTLING TEAMS**

వియత్నాంలోని దానాంగ్‌లో జరిగిన 2026 అండర్-23 ఆసియా ఛాంపియన్‌షిప్స్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన భారతీయ రెజ్లర్లను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందించారు. ఈ ఛాంపియన్‌షిప్స్‌లో పురుషుల ఫ్రీస్టైల్, మహిళల రెజ్లింగ్ జట్లు టీమ్ టైటిల్స్ గెలుచుకున్నారు.

**NSD**

--------------------------------

**SHUKLA** **MP-I 29.05.2026**

**VP - VISIT**

Vice President CP Radhakrishnan will undertake a three-day visit to Karnataka, Goa and Kerala beginning today. The Vice-President will attend the global celebration marking 45 years of the Art of Living Foundation in Bengaluru, Karnataka today. Later in the day, he will attend the Platinum Jubilee celebrations of University BDT College of Engineering at Davangere, Karnataka. Tomorrow, Mr Radhakrishan will participate in the Statehood Day celebrations of Goa at Panaji and will also visit CSIR-National Institute of Oceanography, Goa. The Vice President is also scheduled to inaugurate the SIRI Industrial Park at Belthangady and visit the Sri Kshetra Dharmasthala Manjunatha Swamy Temple in Karnataka on Sunday. Later on the same day, he will visit Kerala to inaugurate the 140th Foundation Anniversary celebrations of Deepika Malayalam Daily at Kottayam.

**CB/SHIVANG/AKSHIT/0440**

**SANJIO EP-I**
**28.05.2026**
**PRADHAN- CBSE MEETING**

Union Education Minister Dharmendra Pradhan today chaired a high-level review meeting at the CBSE Headquarters in New Delhi to review issues related to the evaluation and post-result processes of the CBSE Class 12 examinations. During the meeting, the Minister directed officials to take all necessary measures to ensure that issues faced by students are resolved in a timely, transparent and student-friendly manner. Mr Pradhan reviewed the progress of post-result services with a focus on strengthening student support systems, improving the evaluation and monitoring framework, enhancing the CBSE digital platform and making examination-related services more accessible and efficient for students. Reiterating that students' interests remain the government's foremost priority, the Minister assured that strict action will be taken against any lapses and stated that no negligence will be tolerated.

**<<<>>> SHIVANG/ DIPENDRA/2021**

**SHUKLA MP-I 29.05.2026**
**AMIT SHAH CWG**

Union Home Minister Amit Shah held a meeting yesterday to review preparations for the Commonwealth Games and proposed Olympics to be hosted in Ahmedabad. Union Sports Minister Mansukh Mandaviya, Gujarat Chief Minister Bhupendra Patel, Deputy Chief Minister Harsh Sanghavi and senior officials were present at the meeting. In a social media post, Mr Shah said , Modi government is expanding world-class sports infrastructure and state-of-the-art training facilities in India. Keeping in mind the proposed world-class sporting events in Ahmedabad, sports facilities are being developed in accordance with global standards. In line with this, review meetings were held in Ahmedabad regarding the progress of sports infrastructure and related projects, he said.

Ahmedabad would be hosting the 2030 Commonwealth Games and has officially submitted a bid for the 2036 Olympics.

**CB/PTI/0400**

**SHUKLA MP-I 29.05.2026**

**PM - TRIBAL SECURITY**

Prime Minister Narendra Modi met the representatives of the Tribal Security Forum in New Delhi yesterday. In a social media post, Mr Modi said, their dedication to the tribal community is truly commendable. He stated that during the meeting, meaningful discussions were held on various topics related to the development of tribal communities and their empowerment.

**CB/DIPENDRA/0358**

**SANJIO EP-I 28-05-2026**

**JAISHANKAR - CYPRUS**

External Affairs Minister Dr. S. Jaishankar today attended the working session of the informal meeting of EU Ministers of Foreign Affairs (Gymnich) in Cyprus. External Affairs Ministry said, the discussions focused on relevant policy issues of shared interest, in particular the geopolitical impact of developments in the West Asia and the wider region.

On the sidelines of the Gymnich meeting, Dr Jaishankar held structured bilateral meetings with Foreign Affairs Minister of Saudi Arabia Prince Faisal bin Farhan bin Abdullah, Foreign Affairs of Ukraine Andrii Sybiha, and Foreign Affairs, European Union and Cooperation of Spain José Manuel Albares Bueno. The Ministry said, these meetings and his interactions with other European Union Ministers provided an opportunity to exchange perspectives on West Asia, the Ukraine conflict, India-EU cooperation, bilateral relations and wider regional developments.

Dr Jaishankar also called on President of Cyprus Nikos Christodoulides, in Nicosia. The discussions reviewed the strong momentum in India-Cyprus relations following the landmark State Visit of President Christodoulides to India last week, during which the two countries elevated bilateral ties to a Strategic Partnership. They also discussed further strengthening cooperation in areas including trade and investment, connectivity, defence and security, technology, innovation and people-to-people ties.

**<><>DIPENDRA/2058**

**SANJIO E28.05.2026**

**PM- WRESTLING TEAMS**

Prime Minister Narendra Modi today congratulated Indian wrestlers for their outstanding performance at the 2026 U23 Asian Championships held in Da Nang, Vietnam. In a social media post, Mr Modi said that the

Men’s Freestyle and Women’s Wrestling teams won the Team Titles at the Championships. He said that the Men’s freestyle wrestling team secured a record of nine medals including four gold medals, registering the country's highest ever overall medal haul in the history of the championships. The Prime Minister added that the women’s wrestling contingent also delivered a remarkable performance by winning ten medals including six gold medals. He also highlighted that the Greco- Roman team recorded its best ever overall medal tally at the championship with eight medals.

**<<<>>> SHIVANG/DIPENDRA/2035**

**SANJIO EP-I 28-05-2026**

**PREZ MYANMAR - INDIA**

The President of Myanmar U Min Aung Hlaing will be on a five day visit to India from Saturday. He is visiting India at the invitation of Prime Minister Narendra Modi. The President will be accompanied by a high-level delegation comprising several Cabinet Ministers, senior officials and business leaders. This will be the first visit of President Min Aung Hlaing to India in his current capacity.

During his visit to New Delhi, the President of Myanmar will hold discussions with Prime Minister Modi on 1st June on further strengthening the historical and civilisational ties between the two countries. As part of the visit, President U Min Aung Hlaing will also travel to Bodh Gaya and Mumbai. The official visit of President to India is expected to further strengthen and deepen the multi-faceted relations between the two countries.

**<><>DIPENDRA/1953**

**SANJIO EP-I 28.05.2026**

**IMD- WEATHER**

India Meteorological Department (IMD) has forecast that heatwave conditions are expected to abate over many parts of Northwest India beginning today. Talking to Akashvani News, IMD scientist Dr Akhil Srivastava said that people will experience significant relief from prevailing heat wave conditions across Punjab, Haryana, Uttar Pradesh, and Madhya Pradesh during the next three days. He said that the change in weather conditions is due to western disturbance and the possibility of moderate to severe thunderstorm activity accompanied by squally winds.

**BYTE- DR AKHIL SRIVASTAVA ( IN GNR MAIL )**

**SHIVANG/DIPENDRA/2004**

**SHUKLA MP-II 29.05.2026**

**IPL**

In IPL Cricket,  Gujarat Titans (GT) and Rajasthan Royals (RR) will meet in the all-important Qualifier 2 at the Maharaja Yadavindra Singh International Cricket Stadium, New Chandigarh, this evening. The match will start at 7:30 PM. The winner will take on Royal Challengers Bengaluru in the IPL 2026 final on Sunday at Narendra Modi Stadium in Ahmedabad.

Gujarat Titans lost to defending champions Royal Challengers Bengaluru (RCB) in Qualifier 1, while Rajasthan Royals made it by defeating Sunrisers Hyderabad in Eliminator 1. Gujarat will be looking for ways to stop Rajasthan's opener Vaibhav Sooryavanshi, who had smashed a 28-ball 97 against Sunrisers Hyderabad and will be a big threat to the 2022 winners. Rajastan had dramatically made the playoffs after beating the Mumbai Indians in their final league phase match at the Wankhede.

While the RR, winner of the inaugural edition in 2008, are aiming to make it to the final, GT are determined to reclaim the championship glory, they first achieved during their debut season in 2022.

**BIMAL/NET/0516**